

గంగానగర్‌లో పర్యటించి ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేష్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

గోల్నాక. అక్టోబర్ 21(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ఘన విజయం సాధించడం ఖాయమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్‌లోని గంగానగర్‌లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజలను కలుసుకుని వారి యోగక్షేమాలతో పాటు సమస్యలను కూడా అడిగి తెలుసుకుని దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌కు జరుగుతున్న ఉప ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్‌దేనని, అందులో ఎలాంటి సందేహ పడాల్సింది లేదని, ఇక్కడి నుంచే బీఆర్ఎస్ విజయయాత్ర ప్రారంభమవుతుందన్నారు. తాను ఈ ఉప ఎన్నికల్లో యూసుఫ్‌గూడ డివిజన్ ఇన్‌చార్జిగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా అన్నివర్గాల ప్రజల నుంచి కేసీఆర్ నాయకత్వంపై, బీఆర్ఎస్‌పై ఆదరణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్.కె.బాబు, ఎ.సురేష్‌గౌడ్, బి.లింగంగౌడ్, రెడపాక రాము, ఎన్.లింగంయాదవ్, వై.బుచ్చిరెడ్డి, నర్సింగ్‌యాదవ్, యూసుపొద్దీన్, ఎల్.సత్యనారాయణ, పాక ధర్మేందర్, రాచకట్ల శ్రీనివాస్, అంజయ్యచారి, దేవేందర్, బక్కయ్య, లక్ష్మణ్‌గౌడ్, నర్సింగ్‌ముదిరాజ్, కిషన్‌సింగ్ పాల్గొన్నారు.

నల్లకుంట డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి : అమృత



నల్లకుంట, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : నల్లకుంట డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల్లో కోట్లాది రూపాయలతో తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ ఆధునికీకరణతో పాటు నూతన సీసీరోడ్లు, వీధి దీపాల ఏర్పాటు, సర్వాంగసుందరంగా పార్కులను తీర్చిదిద్దనున్నట్లు స్థానిక కార్పొరేటర్ యాకర.అమృత పేర్కొన్నారు. తద్వారా నల్లకుంట డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ డివిజన్‌లో అన్ని కాలనీలు, బస్తీల్లో సమస్యల శాశ్వత పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండడంతోపాటు డివిజన్‌లో పాదయాత్రలు చేస్తూ స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాల నిధుల మంజూరుకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ల సహకారంతో పనులను దశలవారిగా పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

లక్ష్మీదేవి పూజలు



పూజల అనంతరం బాణసంచా కాలుస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ దంపతులు

చిక్కడపల్లి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్ బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్‌తో కలిసి సోమవారం రాత్రి కార్పొరేటర్ కార్యాలయంలో లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. డివిజన్ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి కార్తీకమాస పవిత్రోత్సవాలు

చిక్కడపల్లి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): వివేక్‌నగర్‌లోని ప్రసిద్ధ ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాస పవిత్రోత్సవాలు బుధవారం నుంచి నవంబర్ 20వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ ఈవో మాచర్ల దేవనాథం, పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్ తెలిపారు. నవంబరు 2న చిలుకు ద్వాదశి, తులసీ కృష్ణ కల్యాణం, 5న ఉదయం 11గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, 15న సాయంత్రం 7గంటలకు జ్వాలాతోరణం, 18న మాసశివరాత్రి సందర్భంగా సాయంత్రం 7గంటలకు శివపార్వతుల కల్యాణోత్సవం ఉంటుందని భక్తులు ఉత్సవాల్లో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వేంకటేశ్వరాలయంలో ఓపెన్ టెండర్

చిక్కడపల్లి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఓపెన్ టెండర్ ఆక్షన్ జరిగిందని ఆలయ ఈవో కురుమ రామాంజనేయులు తెలిపారు. కొబ్బరి ముక్కలు సేకరించుకొను హక్కు, షాపు కిరాయికి లీజు ఇవ్వడం, సెక్యూరిటీ సిబ్బంది సరఫరా, షామియానా, పందిరి, క్యూలైన్లు ఏర్పాటు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, కూరగాయల సరఫరా, ప్రసాదం ప్యాకింగ్ కవర్లు సరఫరావంటి అంశాలపై ఓపెన్ టెండర్ పిలవగా ముగ్గురు బిడ్ దాఖలు చేశారని ఎక్కువగా నెలకు 24,500 రూపాయల అద్దె కోట్ చేసిన మహేష్‌కు టెండర్ దక్కిందన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి

చిక్కడపల్లి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం.ఇ అంజన్‌కుమార్‌యాదవ్ అన్నారు. అంజన్‌కుమార్‌ను కాంగ్రెస్ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్‌బాబు సన్మానించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. జగదీశ్‌బాబు మాట్లాడుతూ ఇటీవల ఇందిరా పార్కు ఎన్టీఆర్ స్టేడియం వద్ద సదర్ విజయవంతం కావడంలో అంజన్ పాత్ర ఎంతో ఉందన్నారు. సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం అనిల్‌యాదవ్, మారిశెట్టి నర్సింగ్‌రావు, సురేష్‌యాదవ్, బాబురావు, రాజేష్ పాల్గొన్నారు.

అంజన్‌కుమార్‌యాదవ్‌కు దీపావళి సుభాకాంక్షలు



అంజన్‌కుమార్‌యాదవ్‌ను సన్మానిస్తున్న మసూద్, అక్బర్‌అలీ, జపీర్‌ఉద్దీన్

ముషీరాబాద్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగను పురస్కరించుకొని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. అంజన్‌కుమార్‌యాదవ్‌ను మంగళవారం భోలక్‌పూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ మసూద్, అక్బర్‌అలీ, డివిజన్ అధ్యక్షుడు జపీర్ ఉద్దీన్‌లు ఆయనను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అల్లాఉద్దీన్, రహీం తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించిన భారతీస్వామి

చిక్కడపల్లి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): శృంగేరి శారదాపీఠం విధుశేఖర భారతీస్వామి తమ విజయయాత్రలో భాగంగా మంగళవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డు వద్దనున్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి పూజాదికాలు నిర్వహించారు. ఆలయ ధర్మాధికారి కళా జనార్దనమూర్తి స్వామివారికి అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వాగతం పలికారు. తర్వాత ముషీరాబాద్ వద్దనున్న జ్ఞాన సరస్వతి ఆలయాన్ని కూడా స్వామి దర్శించారు. అక్కడ కూడా జనార్దనమూర్తి స్వాగతం పలికారు. ఆలయ మేనేజర్ బండి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ పర్యటన అంతా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ అతిథిగా వై ప్లస్ కేటగిరి భద్రత మధ్య జరిగింది.

నిరుద్యోగ జేఏసీ నేత అస్మా నామినేషన్

చిక్కడపల్లి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నిరుద్యోగ జేఏసీ నేత అస్మా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అస్మా నామినేషన్ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నేతలు చిక్కడపల్లి సిటిసెంట్రల్ లైబ్రరీ నుంచి ర్యాలీగా తరలివెళ్లారు. ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుండడంతో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పడానికిగాను అస్మా నామినేషన్ వేశారని ఆమెకు చిక్కడపల్లి సిటిసెంట్రల్ లైబ్రరీ నిరుద్యోగులు సంపూర్ణ మద్దతు తెలిపారని నిరుద్యోగ జేఏసీ నేతలు కయ్య వెంకటేష్, శంకర్‌నాయక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు న్యాయం చేసేవిధంగా పోరాడుతున్నామని అస్మా తెలిపారు. బాలకోటి, ఇంద్రి, మోతీలాల్, నవీన్‌పట్నాయక్, శంకర్ పాల్గొన్నారు. కాగా 30మంది నిరుద్యోగులు ఈరోజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ నామినేషన్‌లు దాఖలు చేశారని శంకర్‌నాయక్ వివరించారు.



ముషీరాబాద్ శివాలయం చౌరస్తా వద్ద పటాకులు కాల్చుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, శ్రీధర్‌చారి



ముషీరాబాద్‌లో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివముదిరాజ్ దంపతులు



ముషీరాబాద్‌లో లక్ష్మిపూజలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, శ్రీనివాస్‌రావు



ముషీరాబాద్‌లో లక్ష్మీదేవి పూజలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడ్ల హరిబాబుయాదవ్, శివముదిరాజ్

ఘనంగా దీపావళి వేడుకలు



దీపాలంకరణ చేస్తున్న జీహెచ్ఎంసీ రిసోర్స్ పర్సన్ సుకన్య



ఉదయ్‌నగర్‌కాలనీలో పూజల్లో రాంనగర్ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు రఘురాములుగుప్తా



వి.హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, టీపీసీసీ కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్



రాంనగర్‌లో దీపావళి వేడుకల్లో ముషీరాబాద్ నియోజకవర్గ నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు సంగం ప్రవీణ్



హిమాయత్‌నగర్‌లో దీపావళి బాణసంచా కాలుస్తున్న చిన్నారులు

జోన్‌బృందం: ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని ప్రజలు, వ్యాపారులు, కుల సంఘాలు, రాజకీయ నాయకులు దీపావళిని ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ప్రజలందరూ ఇళ్లల్లో శ్రీలక్ష్మి పూజలు నిర్వహించారు. సాయంత్రం చిన్న, పెద్ద తేడా లేకుండా బాణసంచాలు కాల్చి సందడి చేశారు. ప్రతి ఇంటిలో ఆడపడుచులు తమ సోదరులు, కుటుంబ సభ్యులకు మంగళహారతు ఇచ్చి దీవెనలు పొందారు. రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు రాజకీయ గురువులను కలిసి సన్మానించి పూలబొకేలు అందజేసి స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో జరిగిన పలు దీపావళి పూజా కార్యక్రమాల్లో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జి.నాగభూషణం, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ రాజకీయ నాయకులు, కుల, యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు. దీపావళి సందర్భంగా స్వీట్ షాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడుతూ కనిపించాయి. పండుగ సందర్భంగా పూలు, పండ్ల, కొబ్బరి చెట్ల రేట్లు ఆకాశాన్ని అంటాయి.



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాన కార్యదర్శి జి.నాగభూషణం, నాయకులు రాంబాబు, కృష్ణగౌడ్



వి.హనుమంతరావుకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, మాజీ కార్పొరేటర్లు నారాయణ స్వామి, రాంబాబు, లక్ష్మణ్‌యాదవ్, శ్రీధర్‌గౌడ్



రాంనగర్ టీఆర్టీ కాలనీలో దీపావళి పూజలు నిర్వహిస్తున్న ఆకుతోట నర్సింహ

బస్తీ దవాఖానాల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

● ఎమ్మెల్యే ముఠా గోపాల్



బస్తీ దవాఖాన వైద్యాధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, అక్టోబర్ 21(ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వం పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రతి బస్తీలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానా నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ విమర్శించారు. మంగళవారం ముషీరాబాద్‌లోని వైఎస్ఆర్ పార్కు వద్ద గల ప్రభుత్వ బస్తీ దవాఖానాను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ రేష్మ, ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో కావాల్సిన సౌకర్యాలు, మందుల కొరత, ప్రతి నెల జీతబత్యాల వివరాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్తీ దవాఖానాలలో ప్రజలకు అవసరమైన మందుల కొరత అధికంగా ఉందని పేర్కొన్నారు. దీనితో ఆస్పత్రికి వచ్చే రోగులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. వైద్యులకు, సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం వల్ల వారు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోగులకు అవసరమైన మందులను అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు సమయానికి ఆస్పత్రికి వచ్చేలా బయోమెట్రిక్‌ను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, పి. శ్రీధర్ చారి, టెంట్‌హౌస్ శ్రీనివాస్, వల్లాల శ్యామ్‌యాదవ్, ఫిరోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్




గంగానగర్‌లో గల బస్తీ దవాఖానాను సందర్శించి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

రాంనగర్/గోల్నాక : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన బస్తీ దవాఖానల విజిట్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంగళవారం నియోజకవర్గంలోని గోల్నాక డివిజన్ గంగానగర్‌లో గల బస్తీ దవాఖానాను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన దవాఖానాలోని వసతులు, మందులు, వస్తున్న రోగుల వివరాలు, అందిస్తున్న సేవలను పనిచేస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వస్తున్న రోగులకు, ఇస్తున్న మందుల వివరాలకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీ దవాఖానాకు వైద్యులు, సిబ్బంది సరైన సమయానికి రావడం లేదని, దీన్ని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వైద్యులు, సిబ్బందికి కనీస వేతనాలు చెల్లించకపోవడం బాధాకరం అన్నారు. మందులు, ల్యాబ్ టెస్టులు ఇతర మౌలిక సదుపాయాలను సంబంధిత అధికారులు కల్పించకపోవడం వల్ల ప్రజలకు బస్తీ దవాఖాన సేవలు సరిగ్గా అందడం లేదని వాపోయారు. ఇప్పటికైనా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి బస్తీ దవాఖానాలో మెరుగైన సేవలందించాలని, లేని పక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళపై దాడి

● నలుగురిపై కేసు నమోదు

అంబర్‌పేట, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి పూట టపాకాయలు కాల్చవద్దని చెప్పినందుకు ఓ మహిళపై నలుగురు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఆమె కుమార్తె, తమ్మునిపై కూడా బూతులతో విరుచుకుపడ్డారు. అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన వివరాలను సీఐ కిరణ్ కుమార్ వెల్లడించారు బాగ్ అంబర్‌పేట మల్లికార్జుననగర్‌లో నివాసం ఉండే సుధాపాటిల్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఈనెల 20న అర్ధ రాత్రి అంబర్‌పేట వినాయకనగర్‌కు చెందిన రాహుల్‌కుమార్(18), రిత్విక్‌కుమార్(17), ఉమేష్‌కుమార్(27), నందకిషోర్(26)లు సుధా పాటిల్ ఇంటి సమీపంలో బాణసంచా కాలుస్తూ పెద్దగా అరుస్తూ వారిని నిద్రపోకుండా ఇబ్బందులకు గురిచేశారు. ఈ విషయంలో సుధా పాటిల్ వారిని అర్ధరాత్రి అయిందని టపాకాయలు కాల్చకుండా వెళ్లిపోవాలని కోరింది. అయితే వారు ఆమె మాట వినకుండా బాణసంచా పేలుస్తూ వాటిని సుధా పాటిల్ కుటుంబానికి చెందిన వాహనాల కింద వేస్తూ అసభ్య పదజాలంతో వారిని తిట్టారు. అదే సమయంలో సుధా పాటిల్ తల్లి నిర్మల పాటిల్ వారితో మాట్లాడటానికి ప్రయత్నించగా వారు ఆమె మాట వినలేదు. పైగా నీ పైనే టపాకాయలు వేస్తామని, ఏం చేస్తావో చేసుకో అని బెదిరించారు. రాహుల్‌కుమార్ ఆమె చెంపపై తీవ్రంగా కొట్టాడు. అంతేకాకుండా ఎందుకు కొడుతున్నావు అని ప్రశ్నించిన ఆమె సోదరుడు అమల్ ముఖంపై కడియంతో కొట్టాడు. ఆమె మరిది ఆనంద్‌పై కూడా దాడి చేశాడు. ఈ విషయంపై సుధా పాటిల్ మంగళవారం అంబర్‌పేట పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు.



బాకారంలోని భ్రమరాంభమల్లికార్జునస్వామి(మల్లన్న)ని దీపావళిని పురస్కరించుకొని ఆలయ కమిటీ మేనేజింగ్ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. - ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి



అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్సన్ - అంబర్‌పేట, ఆంధ్రజ్యోతి

నేడు నాయిని నర్సింహారెడ్డి వర్ధంతి, సేవా కార్యక్రమాలు

రాంనగర్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో నాయిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వివిధ ప్రాంతాల్లో నివాళులు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలకు బాగ్‌లింగంపల్లిలోని లంబాడీ తండాలో నాయిని విగ్రహానికి నివాళులు, అన్నదాన కార్యక్రమం, రాంనగర్ చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద నాయిని చిత్రపటానికి నివాళులు, అన్నదాన కార్యక్రమం, ఇందిరాపార్కు చౌరస్తాలోని స్టీల్‌బ్రిడ్జి వద్ద నాయినికి నివాళులు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

రాంనగర్ బ్రిడ్జిపై గల జీహెచ్ఎంసీ చెత్త డంపింగ్ కేంద్రం వద్ద చెత్తలో బాణసంచా మెరుపులు పడి స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించగా అగ్నిమాపక వాహనం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఎలాంటి ప్రమాదం జరగలేదు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి.

ఘనంగా బొమ్మల కొలువు



బొమ్మల కొలువులో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఆంజనేయులు తదితరులు

ముషీరాబాద్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలీ కాలనీలో రాజపేట చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, రిటైర్డ్ బీహెచ్ఈఎల్ సీనియర్ మేనేజర్ ఆర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకొని బొమ్మల కొలువు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు తరాలుగా తాము బొమ్మల కొలువును ప్రతి దీపావళి పండుగ సందర్భంగా వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. తాను ఇప్పటివరకు అమెరికా, సింగపూర్, పారిస్, లండన్ తదితర 40 దేశాలలో వివిధ పనుల నిమిత్తం పర్యటించానని ఆ సమయంలో ఆ దేశాలలో ప్రసిద్ధిగాంచిన బొమ్మలను, కరెన్సీని తీసుకువచ్చి బొమ్మల కొలువులో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తమ కాలనీలో 500ల కుటుంబాలు ఉంటాయని వారి అందరిని ఈ వేడుకకు పిలిచి తాంబూలంతో పాటు ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట చారిటబుల్ ట్రస్ట్ మహిళా కమిటీ అధ్యక్షురాలు సుజాత, నాయకులు సుందర్‌పటాలే, కమల్‌కుమార్‌శర్మ, శ్రీనివాస్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం స్వాధీనం



గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం

రాంనగర్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : ముషీరాబాద్ పోలీసులు గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ ప్రేమ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భోలక్‌పూర్‌లోని బడీ మసీదు సమీపంలో బుధవారం తెల్లవారుజామున వృద్ధుడు చనిపోయి ఉన్నాడని ముషీరాబాద్ పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అతని వద్ద ఉన్న ఆధారాల ప్రకారం. అతని పేరు ఎం.ఎ.ముఖీద్ షేక్(65)గా గుర్తించారు. అతని కోసం చుట్టూపక్కల వారిని అడగగా అతనికి సంబంధించి ఎలాంటి సమాచారం పోలీసులకు లభించలేదు. దీంతో వృద్ధుడి మృతదేహం స్వాధీనం చేసుకుని గాంధీ మార్చురీకి తరలించారు. అతని ఆచూకీ తెలిసిన వారు 8712660154 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని లేదా పీఎస్‌లో తెలుసుకోవాలని ఎస్ఐ కోరారు.

ఫైరింజన్ ఢీకొని బాలిక మృతి

● తల్లి, సోదరుడికి తీవ్ర గాయాలు



మొహెక్‌ను చూస్తూ రోధిస్తున్న తల్లి ఫాతిమా

చిక్కడపల్లి, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): ఫైరింజన్ ఢీకొని స్కూటీపైనున్న ఓ యువతి మృతిచెందగా ఆమె తల్లి, సోదరుడు తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్డు సమీపంలోని వీఎస్టీ చౌరస్తా వద్ద సోమవారం రాత్రి జరిగిన ఈ సంఘటనకు సంబంధించి చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. రాజునాయక్ తెలిపిన ప్రకారం.. బండ్లగూడ మైలారం శాస్త్రినగర్‌కు చెందిన ఫాతిమా తన కుమార్తె మొహెక్(16), కుమారుడు ఇబ్రహీంతో కలిసి పనిమీద విద్యానగర్‌కు వెళ్తున్నారు. కుమారుడు వాహనాన్ని నడుపుతున్నాడు. ముషీరాబాద్ విద్యానగర్‌లో గ్యార్వీషరీఫ్ కార్యక్రమానికి హాజరై తిరిగి స్కూటీపై వెళ్తున్నారు. వీఎస్టీ సిగ్నల్ నుంచి రామ్‌నగర్ వెళ్తుండగా చౌరస్తా వద్ద అప్పటికే ఏదో కాల్‌ను అటెండ్ చేసిన ఫైరింజన్ అక్కడకు చేరుకుంది. ఫైరింజన్ చౌరస్తా నుంచి లెఫ్ట్‌కు తిరుగుతుండగా నేరుగా వెళ్లాల్సిన స్కూటీ ఫైరింజన్ వెనుక టైర్ కింద పడిపోయింది. ఈ సంఘటనలో మొహెక్ తలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలపాలైన తల్లి, కొడుకు, కుమార్తెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ మొహెక్ మృతిచెందినట్లు తెలిపారు. ఫైరింజన్ నడుపుతున్న డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



బర్కత్‌పుర చౌరస్తాలో దీపావళి సందర్భంగా బీజేపీ సెంట్రల్ జిల్లా కోశాధికారి ఎ. సూర్యప్రకాష్‌సింగ్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు 60మందికి ఉచితంగా స్వీట్ బాక్స్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సుమన్‌సింగ్, సతేందర్‌సింగ్, ఎస్ఎస్ రామ్ పాల్గొన్నారు. - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి



పోలీసు అమరవీరుల దినం పురస్కరించుకుని మంగళవారం గోషామహల్‌లోని పోలీసు అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ ఐజీ ఎం.రమేష్ - అంబర్‌పేట, ఆంధ్రజ్యోతి